ప్రజాశక్తి

గురువారం 03 జూలై 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

సంస్మరణ సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు

ప్రజా ఉద్యమాల్లో త్రిమూర్తులు పాత్ర కీలకం

- సంస్మరణ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - పెనమలూరు (కంకిపాడు) : ప్రజా సమస్యలపై జరిగిన అనేక ఉద్యమాల్లో త్రిమూర్తులు కీలకపాత్ర పోషించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అన్నారు. కృష్ణాజిల్లా మండల కేంద్రమైన పెనమలూరు సెంటర్లోని కిలారు అనిల్ ఎస్టేట్లో బుధవారం సిపిఎం కృష్ణాజిల్లా కమిటీ సభ్యులు, సిఐటియు పెనమలూరు మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు సంస్మరణ సభ జరిగింది. ముందుగా పార్టీ, సిఐటియు శ్రేణులు, మున్సిపల్ కార్మికులు, ఆటో వర్కర్లు, ప్రజా సంఘాల నాయకులు సభ స్థలికి ర్యాలీ నిర్వహించారు. అక్కడ త్రిమూర్తులు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం సిపిఎం (మిగతా 2లో)

అన్నదాత సుఖీభవలో కోతలు

- మొత్తం రైతులు 2.30 లక్షల మందికిపైగా
- ప్రభుత్వం అర్హులుగా తేల్చింది 1.35 లక్షల మందినే
- మొదటి విడతలో కౌలు రైతులకు ఎగనామం !

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : అన్నదాత సుఖీభవ పథకంపై రైతులు పెట్టుకున్న ఆశలపై రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు నీళ్లు జల్లుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఏడాది దాటినా సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రైతులకు లబ్ధిచేకూర్చే ఈ పథకం ఇప్పటికీ పట్టాలెక్కలేదు. రైతుల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ప్రారంభం నాటికే ఈ పథకం ఫలాలు అందజేస్తానని హామీ ఇచ్చింది. అయితే ఆచరణలో మాత్రం అమలు చేయడంలేదు. పైగా నిబంధనల పేరుతో కొర్రీలు విధించి రైతుల సంఖ్యను బాగా కుదించింది. మరో వైపు కౌలు రైతులకు పూర్తిగా ఎగనామం పెట్టింది. గత రబీ సీజన్లో కనీస మద్దతు ధర కూడా దక్కక రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకు పోయారు. జిల్లాలో ధాన్యం బకాయిలు ఇంకా రూ.12 కోట్లు రైతులకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. ఇలా ధాన్యం డబ్బులు రాక, ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయకపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ఖరీఫ్ పెట్టుబడి కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. సాగు పెట్టుబడిగా అన్నదాత సుఖీభవ పథకంతో ఏడాదికి రూ.20 వేలు ఇస్తామంటూ ప్రచారం చేసి తొలి ఏడాదిలోనే హామీని తుంగలో తొక్కి పిఎం కిసాన్ మొత్తాన్ని మినహాయించి రూ.14 వేలు మూడు విడతల్లో ఇస్తామని ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. అయితే ఏ విడతలో ఎంత ఇస్తారు, అసలు పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన రోజే ఇస్తారా? లేదా? అనే విషయంలో నేటికీ స్పష్టత ఇవ్వడం లేదు.

మొదటి విడతలో కౌలు రైతులు అనర్హులే !

కష్ణా జిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం సుమారు 2.35 లక్షల మంది రైతులు సాగుపై ఆధార పడి జీవనం సాగిస్తున్నారు. వీరిలో సుమారు 40 వేల మంది కౌలురైతులే ఉన్నారు. వీరంతా అన్నదాత సుఖీభవ పథకానికి అనర్హులంటూ ప్రభుత్వం స్పష్టం చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 1.89 లక్షల మంది రైతులు అన్నదాత సుఖీభవకు పథకానికి దరఖాస్తు చేసుకోగా వివిధ రకాల కారణాలు చూపి వారిలో 1.35 లక్షల మందిని మాత్రమే అర్హులగా తేల్చింది ప్రభుత్వం. ప్రతీ రైతుకు అన్నదాత సుఖీభవ ఇస్తామని (మిగతా 2లో)

విప్లవ జోహార్లు

గంపలగూడెం మండలం, మేడూరు గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ప్రజల మన్ననలు పొంది, సిపిఎం పార్టీ పామర్రు పట్టణ కార్యదర్శిగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన **కామ్రేడ్ బరిగెల కోటేశ్వరరావు గారి 22వ వర్ధంతి** సందర్భంగా వారికివే మా విప్లవ జోహార్లు...

కామ్రేడ్ బరిగెల కోటేశ్వరరావు గారు
మరణం : 03-07-2004

బరిగెల భీమేశ్వరరావు - బసవకుమారి	నీలి రాధమ్మ	అందే లెనిన్, తుంగలవారిపాలెం
బరిగెల సత్యనారాయణ - పార్వతి	రావూరి సత్యనారాయణ (బొంబాయి)	కె.అజేయ్, విజయవాడ
బరిగెల రాధాకృష్ణ - సుజాత	బోడేపూడి చంద్రశేఖర ఆజాద్	ఎన్.రమేష్ (వాసు స్వీట్స్)
బరిగెల నాగేశ్వరరావు	ఐలు కేంద్రకమిటీ సభ్యులు, హైదరాబాద్	ఎన్.రమేష్ - అరుణ
బరిగెల పండు	పోతన రాంప్రసాద్	మహేష్ ఆటో మొబైల్స్
బరిగెల రాజేష్ - శిరీష	సింహాద్రి రాంప్రసాద్	డా॥ పి.లక్ష్మణరావు, ఆర్.ఎం.పి.
ఎన్.మురళీకృష్ణ - ఎన్.స్నేహలత	సింహాద్రి వేణు	డా॥ పి.సురేష్ చంద్రారెడ్డి
ప్రజ్వల, ఉజ్జల	సింహాద్రి రత్నారావు	డా॥ భారతి
తోట సాయిబాబు - కుమారి	అందే ప్రసాదరావు, తుంగలవారిపాలెం	జయ వైద్యశాల

కె.కస్తూరి, సర్పంచ్, పామర్రు	పి.బి.శ్రీనివాస్, టీచర్	చిరికి వెంకటేశ్వరరావు, పామర్రు	పుట్టగుంట గోపాలకృష్ణ, కురుమద్దాలి.
సిపిఎం పార్టీ శాఖ - పామర్రు కార్పెంటర్ కాలనీ	కె.రామ్మోహనరావు	వై.శివరావు, కనుమూరు	కొసరాజు రాంబాబు, టిడిపి నాయకులు, కురుమద్దాలి.
సిపిఎం పార్టీ శాఖ - చాత్రవానిపాలెం, పామర్రు	కాపువరపు ప్రసాదరావు	నూకల వెంకటరమణ, పండ్ల వ్యాపారం	ఉప్పులేటి సుబ్బారావు, ఆర్‌టిసి
సిపిఎం పార్టీ శాఖ - మొవ్వ మండలం	అప్పికట్ల గాలీబ్ కుమార్, టీచర్	ఎన్.వి.పాపారావు, సిపిఎం పార్టీ హైదరాబాద్	ఉల్లి గోపి, ఫ్రూట్స్ వ్యాపారం
ఎన్.మురళీకృష్ణారెడ్డి, రైతుసంఘం, జొన్నపాడు	మంతెన రామాంజనేయులు, టిడిపి పంచాయతీ సభ్యులు, పామర్రు	పక్కాల మల్లిఖార్జునరావు, పామర్రు	పానిపిరెడ్డి శ్రీహరి, టిడిపి నాయకులు
ఎ.వెంకట్రావు, సిపిఎం పార్టీ, గుడివాడ	కె.పాండురంగారావు, టిడిపి	బి.వి.నాగార్జున (కొండ)	వి.శివకోటేశ్వరరావు, దేవిహోటల్
కె.సాంబశివరావు, టి.వి.ఆర్టిస్ట్, హైదరాబాద్	ఎం.శంకరబాబు, టిడిపి, విజయమారుతి టెంట్ హౌస్	మద్దుల బసవయ్య, దివి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు	పి.నరసింహారావు, మోడరన్ టైలర్స్
పామర్రు మండల సిపిఎం పార్టీ కమిటీ	కాసాని శ్రీనివాసరావు, అమలేశ్వరి ఎలక్ట్రికల్‌షాపు	జోగి శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి, ఫ్లవర్ మార్కెట్	పి.ఎం.ఎస్.ప్రసాద్, జర్నలిస్ట్
పసుపులేటి రవికుమార్, ఓంశక్తి హోటల్	జంపుల కోటేశ్వరరావు, ఫ్రూట్ మార్కెట్, పామర్రు	శ్రీపతి కృష్ణ, కూరగాయల వ్యాపారం	డి.రఘునాథరావు, ట్యూషన్ సెంటర్
సిహెచ్.అనీల్, అలంకార్ హెయిర్ కటింగ్ సెలూన్	తోట రామకృష్ణ, పద్మజ ఫ్యాన్సీ షాపు	జె.తాతారావు	వి.పెదబాబు, తేజ ఆర్ట్స్
పి.శ్రీనివాసరావు, దేవి టీ స్టాల్	మూడెడ్ల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి	తుంగల ఆనందరావు, సిపిఎం పార్టీ	కూసం వెంకటరెడ్డి, వైసిపి నాయకులు
రాయవరపు వెంకటేశ్వరరావు, డాక్యుమెంట్ రైటర్	షేక్ హైదర్, పామర్రు మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు	బి.శ్రీనివాసరెడ్డి, పామర్రు	సూరవరపు వెంకటేశ్వరరావు బ్రదర్స్
రత్నం రమేష్, టిడిపి నాయకులు, విజయవాడ	పి.కోటేశ్వరరావు, భగవాన్ షూ మార్ట్, పామర్రు	పి.కృష్ణయ్య రిటైర్డ్ టీచర్	ముళ్ళపూడి జ్యోతిబసు
	యార్లగడ్డ శ్రీనివాసరావు, చైతన్య టిఫిన్ సెంటర్, పామర్రు	గుంటూరు సుబ్బారావు	పి.జిన్ని

స్టోరేజీ ట్యాంకుల నిర్మాణమే ప్రధాన సమస్య

కేంద్ర బృందానికి వివరించిన అధికారులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : గ్రామీణ ప్రాంతాల్లో జల జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి నీటి కుళాయి కనెక్షన్లు ఇచ్చి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర బృందానికి అధికారులు వివరించారు. అయితే సరఫరాకు అవసరమైన స్టోరేజీ ట్యాంకులు ప్రధాన సమస్యగా ఉందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ సర్వే నిమిత్తం కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డైరెక్టర్ రాజ్ ప్రియ్ సింగ్ బృందంగా బుధవారం కృష్ణాజిల్లాకు వచ్చింది. కలెక్టరేట్‌కు వచ్చిన ఈ బందానికి కలెక్టర్ డీకే బాలాజీ స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర బృందంతో కలిసి కలెక్టర్ బాలాజీ... స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ సర్వేపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ పేరుకుపోయిన చెత్తను సిమెంట్ ఫ్యాక్టరీలకు తరలించేందుకు భారీ వాహనాలు, వాటి నిర్వహణకు పెద్దత్తున నిధులు అవసరమన్నారు. తీర ప్రాంతంలోని నేలల ప్రభావం వల్ల ఇళ్ల నిర్మాణ పునాది పటిష్టంగా నిర్మించేందుకు ఒక యూనిట్‌కు అందించే రూ.1.8 లక్షల నగదును పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పనుల బిల్లులను మంజూరు చేయాలని కోరారు. కేంద్ర బందం ప్రతినిధులు జిల్లాలోని పలు గ్రామాల్లో పర్యటించారు.

రేపు 'మన్య విప్లవం' నాటిక ప్రదర్శన

విజయవాడ : నగరంలోని పాయకాపురం డాక్టర్స్ కాలనీలోని రుషి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఈనెల 4వ తేదీ ఉదయం 10 గంటలకు "మన్య విప్లవం' నాటిక ప్రదర్శన జరుగుతుంది. విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా 41 మంది బాల కళాకారులు ఈ నాటికను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.వి.ఎస్.సాయి ప్రసాద్ ప్రారంభిస్తారు.

జైలు నుంచి వంశీ విడుదల

ప్రజాశక్తి - గన్నవరం : మాజీ ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీమోహన్ బుధవారం విజయవాడ సబ్ జైలు నుంచి విడుదలయ్యారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలంలో నకిలీ ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారంటూ ప్రభుత్వం పెట్టిన కేసులో వంశీ ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అంతేగాక వంశీపై ప్రభుత్వం మొత్తం 11 కేసులు నమోదు చేసింది. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్‌ను అపహరించి, దాడి చేసిన కేసులో ఫిబ్రవరి 13న ఎపి పోలీసులు ఆయనను హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. అప్పటి నుండి 138 రోజులపాటు జైలులో ఉన్న వంశీ తన అరెస్టులపై న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గత నెలలో రెండు కేసుల్లో వంశీకి బెయిల్ మంజూరు కాగా, ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో తప్ప మిగిలిన అన్ని కేసుల్లోనూ ముందస్తు బెయిల్‌గానీ, బెయిల్‌గానీ వచ్చాయి. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో నూజివీడులోని 15వ అదనపు జిల్లా కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన విజయవాడ సబ్ జైల్ నుంచి బుధవారం విడుదలయ్యారు. జైలు బయటకు వచ్చిన వంశీకి ఆయన సతీమణి పంకజశ్రీ, వైసిపి కృష్ణాజిల్లా అధ్యక్షుడు పేర్ని నాని, ఎంఎల్‌సి తలశిల రఘురాం, మాజీ ఎంఎల్‌ఎలు సింహాద్రి రమేష్, కైలే అనిల్ కుమార్, వైసిపి పెనమలూరు నియోజకవర్గ ఇన్చార్జి దేవభక్తుని చక్రవర్తి, వైసిపి శ్రేణులు, అభిమానులు స్వాగతం పలికారు.మరోవైపు మైనింగ్ కేసులో వంశీ బెయిల్ రద్దు చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

రైల్వే లోకో రన్నింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలి

విజయవాడ : అఖిల భారత లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ (ఎఐఎల్ఆర్ఎస్ఎ) విజయవాడ డివిజనల్ కమిటీ, విజయవాడ బ్రాంచ్ (ఎన్‌సి డివిజన్) కమిటీ సంయుక్త ఆధ్వర్యాన బుధవారం 'రన్నింగ్ స్టాఫ్ హక్కుల ప్రకటన సదస్సు'ను జరిగింది. విజయవాడ మైన క్లబ్‌లో జరిగిన ఈ సదస్సులో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రైల్వే కార్మికులంతా ఏకమై తమ హక్కులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. రైల్వేల్లో ప్రైవేటీకరణను నిలిపివేయాలని, రైల్వే ఆస్తుల విక్రయాన్ని తక్షణం ఆపాలని, నూతన పెన్షన్ పథకాన్ని (ఎన్‌పిఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని (ఒపిఎస్)ను అమలు చేయాలని, లోకో రన్నింగ్ స్టాఫ్‌లో ఉన్న 18,799 ఎఎల్‌పి ఖాళీలను భర్తీ చేయాలని సదస్సు డిమాండ్ చేసింది. రన్నింగ్ స్టాఫ్ భద్రతా నిబంధనలు పాటించేలా అనుమతించాలని, ప్రయాణికుల భద్రతను కాపాడాలని, హెచ్‌ఒఇఆర్ ప్రకారం రోజుకు పని గంటలు 8 గంటలకే పరిమితం చేయాలని, వరుసగా రెండు రాత్రులకు మించి నైట్ డ్యూటీ చేయించకూడదని, వారానికొకసారి 46 గంటల విశ్రాంతి (16 గం. ట్రిప్ రెస్ట్ ప్లస్ 30 గంటలు పీరియాడికల్ రెస్ట్ ఇవ్వాలని, రన్నింగ్ స్టాఫ్ 36 గంటలలోగా హెడ్ క్వార్టర్కు తీసుకురావాలని సదస్సు డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఎఐఎల్ఆర్ఎస్ఎ విజయవాడ తరఫున ఆర్.వి.రాము తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

విజయవాడ : నగరంలోని రాఘవయ్యపార్కు సమీపంలో గల మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో ఈనెల 5వ తేదీ నుండి నూతన బ్యాచ్లు ప్రారంభం అవుతాయని కంప్యూటర్ విభాగం ఇన్చార్జి క్రాంతి కిరణ్ తెలిపారు. అనుభవజ్ఞులైన ట్యూటర్లతో మంచి వసతులతో గత 12 ఏళ్ల నుండి నిరంతరం ఎంతో మందిని కంప్యూటర్ శిక్షణ ద్వారా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈనెల 5వ తేదీ నుండి ప్రారంభమయ్యే నూతన బ్యాచ్లో పాల్గొనేందుకు ఆశక్తి ఉన్నవారు తమ వివరాల నమోదుకు 9014541958, 9490098042 సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఎంఎస్ ఆఫీస్, ట్యాలీ, సి ల్యాంగ్వేజ్ డిటిపి, ఫొటోషాప్ కోర్సుల్లో రెండు నెలలపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ముప్పా సీతమ్మ W/O ముప్పా హనుమంతరావు నందిగామ మండలం దాములూరి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు. 159/4 లో0.50 సెంటు సర్వే నెంబరు 160/1 లో1.66,1/2 సెంట్లు మొత్తము2.16.1/2 నందిగాం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కాబడిన నంబరు 1701/2007 రిజిస్ట్రేషన్ కాబడిన ఒరిజినల్ డాక్యుమెంట్లు జూన్ 20వ తేదీ 2025/ కొత్తపేట నుండి కంచికచర్ల గ్రామానికి ఆటోలో వస్తుండగా నా చేతిలో బ్యాగు జారిపోయినది నా ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికినచో కింది అడ్రసుకు తెలుపగలరు

ముప్పా సీతమ్మ, కొత్తపేట గ్రామం,
కంచికచర్ల మండలం,
ఫోన్ నెం.9676029677

మొదటిపేజీ తరువాయి

త్రిమూర్తుల చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న వై.వెంకటేశ్వరరావు, వై.నరసింహారావు తదితరులు

ప్రజా ఉద్యమాల్లో త్రిమూర్తులు పాత్ర కీలకం

పెనమలూరు మండల కార్యదర్శి ఎస్.కె.ఖాసీం అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మండల, జిల్లా స్థాయిలో అనేక పోరాటాలను ముందుండి నడిపించారని కొనియాడారు. పార్టీలో చేరినప్పటి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ తోటివారికి సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు నడిచారని అన్నారు. ఇంత తొందరగా ఆయన మనకు దూరమవడం బాధాకరమన్నారు. త్రిమూర్తులు మృతికి పార్టీకి, కార్మిక, ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మరింతగా ఉద్యమాలను ఉధృతం చేయడం ద్వారానే ఆయనకు ఘనమైన నివాళులర్పించినట్లు అవుతుందన్నారు. సిపిఎం, ప్రజా సంఘాలు చేసే ఉద్యమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేవారు : ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్

పెనమలూరు ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్ మాట్లాడుతూ త్రిమూర్తులు మరణించినప్పుడు తాను విదేశాల్లో ఉన్నానని, ఆయన మరణ వార్త విని షాక్‌కు గురయ్యానని అన్నారు. ఇంత చిన్న వయసులో ఇలా జరగటం చాలా బాధను కలిగించిందన్నారు. మూర్తితో తనకు చాలా ఏళ్ల అనుబంధం ఉందన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన కొత్తలో మూర్తి పెనమలూరు మండలంలో పలు కార్యక్రమాలు చేపట్టారని, ఆటల పోటీలు నిర్వహించడం వంటి కార్యక్రమాలను చూసేవాడినని గుర్తుచేసుకున్నారు. కార్మికులకు, ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారం అయ్యేవరకు నిరంతరం పోరాడి అధికారుల దృష్టికి, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేవారని అన్నారు.

త్రిమూర్తులు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తమాత్రే కాకుండా ప్రజా సమస్యలు ఎక్కడున్నా వచ్చి నిలబడే వ్యక్తి త్రిమూర్తులు అని అన్నారు. ఉద్యమాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి, పేదల అభ్యున్నతి కోసం కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని హరిబాబు ఆకాంక్షించారు.

పార్టీ అంటే కుటుంబంలా పనిచేసేవారు

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలను ముందుండి నడిపారని గుర్తుచేసుకున్నారు. పార్టీ, సిఐటియు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. పార్టీ అంటే ఒక కుటుంబంలా భావించి పనిచేసేవారని అన్నారు. మూర్తి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక ఉద్యమాల్లో త్రిమూర్తులు ఎంతో ఉన్నతమైన పాత్ర పోషించారన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేశారన్నారు. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పెనమలూరు నియోజకవర్గ నాయకులు వెలిశెల సుబ్రహ్మణ్యం, టిడిపి తాడిగడప పట్టణ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్, విజ్ఞాన్ భారతి స్కూల్ డైరెక్టర్ శేషాద్రి రావు, ఎన్జీవో సంఘం నాయకులు పురుషోత్తం రాజు, కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు తదితరులు మాట్లాడారు. ప్రజానాట్య మండలి కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు. పార్టీ, ప్రజా సంఘాల కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవలో కోతలు

హామీలిచ్చినా నిబంధనల మేర కొద్ది మందికే అమలు చేసేందుకు ప్రయత్నిస్తోంది. 2014 ఎన్నికల్లో ఇలానే రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేస్తానని నాడు ప్రకటించిన టిడిపి ప్రభుత్వం ఆచరణలో పూర్తి స్థాయిలో అమలు చేయలేదు. తొలుత సంపూర్ణ రుణమాఫీ అని ప్రచారం చేసి, అధికారంలోకి రాగానే ఒక కమిటీ వేసి నిబంధనలు పెట్టి కొర్రీలు వేసి లక్షల మంది రైతులను తొలగించింది. బ్యాంకుల్లో పెట్టిన బంగారాన్ని తిరిగి ఇస్తానని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిబంధనలు పెట్టి అప్పట్లో టిడిపి ప్రభుత్వం విమర్శలపాలైంది. నేడు అన్నదాత సుఖీభవకు ఇలాగే కొర్రీలు పెట్టడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

2,780 మంది రైతులకు ఇకెవైసి పెండింగ్

ఈ పథకంలో అర్హత సాధించేందుకు రైతులు ఇకెవైసి తప్పక చేయించుకోవాలి. ఇందుకోసం రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వేలిముద్ర వేయాల్సి ఉంది. బ్యాంకుతో అనుసంధానమైన మొబైల్ నెంబర్‌కు వచ్చే ఒటిపి ఆధారంగా ఈ ప్రక్రియ చేపడతారు. వీటిపై అవగాహన లేక వేలాది మంది రైతులు వేలిముద్ర వేయలేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 2,780 మంది రైతులు నేటికీ ఇకెవైసిని పూర్తి చేయించుకోలేదు. జిల్లాలో అన్నదాత సుఖీభవ మార్గదర్శకాల ప్రకారం రైతు కుటుంబానికి ఒక్కరికే మాత్రమే సంవత్సరానికి రూ.20 వేలు మూడు దఫాలుగా పిఎం కిసాన్‌తో కలిపి అందించనున్నారు. ప్రకటించిన సాయం ఎప్పుడిస్తుందో తెలియక రైతులు అయోమయంలో ఉన్నారు.

సిసిఆర్‌సి కార్డులు ఉన్నవారందరికీ వర్తింప చేయాలి : ఎపి కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు

కృష్ణాజిల్లాలో కౌలు గుర్తింపు కార్డు కలిగిన ప్రతి కౌలు రైతుకూ మొదటి విడతలోనే అన్నదాత సుఖీభవ పథకం వర్తింపచేయాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు రెండు లక్షల మందికిపైగా కౌలు రైతులు ఉంటారని, అయితే అధికారిక లెక్కలు మాత్రం తక్కువ చేసి చూపుతున్నారని అన్నారు. ప్రతి కౌలు రైతునూ గుర్తించి అందరికీ పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.

అర్హులందరికీ అన్నదాత సుఖీభవ

జిల్లా వ్యవసాయ అధికారి మనోహరరావు

అర్హులందరికీ అన్నదాత సుఖీభవ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కృష్ణాజిల్లా వ్యవసాయాధికారి ఎన్.వై.వి.ఎస్.మనోహరరావు తెలిపారు. జిల్లాలో 1,35,974 మంది రైతులను అర్హులుగా గుర్తించామని తెలిపారు. వీరిలో ఇంకా 2,780 మంది రైతులకు ఇకెవైసి పూర్తి చేయాల్సి ఉందన్నారు. వీటిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నన్నారు. కౌలు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మరో విడతలో ఈ పథకం ఫలాలు అందించే అవకాశం ఉందన్నారు.

కోర్టు వారి సమనులు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు అద్దంకి.

I.A.No. 2228/2024

IN

O.S.No. 128/2023

Between:

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్టూరు బ్రాంచ్, తరుపున మేనేజర్ గారు ... పిటిషనరు/వాది

మరియు

1.కలపల రమేష్ బాబు (డెడ్) మరియు ఇతరులు ....రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

2వ రెస్పాండెంట్ : కలపల జీవన్ @ కుమార్, తండ్రి లేట్ రమేష్ బాబు,

3వ రెస్పాండెంట్ : కలపల బొబ్బి, తండ్రి లేట్ రమేష్ బాబు,

4వ రెస్పాండెంట్: కలపల రత్నకుమార్, తండ్రి లేట్ రమేష్ బాబు, అందరు, డోర్ నెంబర్: 42-85/11, నియర్ మస్జిద్, అజిత్ సింగ్ నగర్, విజయవాడ సిటీ, కృష్ణ జిల్లా.

1వ ప్రతివాది అయిన కలపల రమేష్ బాబు పై వాది అయిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్టూరు బ్రాంచ్, అనువారు తమ బాకీ రాబట్టుకోనుటకు, మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒ.యస్. నం.128/2023 దావా వేయగా, సదరు కలపల రమేష్ బాబు మరణించగా వారసులు గా, మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అద్దంకి కోర్టులో ఐ.ఏ. నం.2228/2024 లో మిమ్ములను 2, 3, మరియు 4వ రెస్పాండెంట్స్ గా చేర్చి, మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోనకుండా కాలయాపన చేయు చున్నదున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారిచేయమని ఉత్తర్వులు ఉదయం ఇచ్చియున్నారు. కావున తేది : 06-08-2025న ఉదయం గం:10-30 ని:లకు మీరు స్వయంగా గాని లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకోన వలయును. లేని యడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

వాయిదా తేది : 06.8.2025

అద్దంకి

ఇట్లు
నాదెండ్ల దశరథ రామయ్య
వాది తరుపు అడ్వకేట్, అద్దంకి.
సెల్ నెం : 9701488099

దేశవ్యాప్త సమ్మె నోటీసులు అందజేత

అవనిగడ్డ మండలంలో...

ప్రజాశక్తి-గన్నవరం : ఈనెల 9వ తేదీన దేశ వ్యాప్తంగా సమ్మెకు సహకరించాలని కోరుతూ బాపులపాడు పంచాయతీ కార్యదర్శికి బుధవారం కార్మికులు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు నల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కట్టుబానుసులుగా మార్చే లేబర్ కోడ్ రద్దు చేయాలని, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ టెండర్ కార్మికుల పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులు కనీస వేతనం చెల్లించాలని, 132,142, 680 జీవోలను రద్దు చేయాలని, టెండర్ పై హైకోర్టు తీర్పు అమలు చేయాలన్నారు. డిమాండ్ల సాధన కోసం కార్మికులు కూడా సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. గ్రామపంచాయతీ కమిటీ నాయకులు బండి కుమారి. అనిల్. అజయ్ .వెంకటేశ్వరరావు దయ్యాల సుందర్ రావు .గారు కార్మికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** దేశ వ్యాప్త సమ్మెకు సహకారం అందించాలని మండలంలోని వివోలు చల్లపల్లి మండలం వెలుగు కార్యాలయంలో ఏపీఎం కు బుధవారం సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా మాట్లాడుతూ విఓ ఉపాధిని దెబ్బతీసే మూడు సంవత్సరాల కాలం పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, వేతనాలు పెంచాలని, బకాయిల వేతనాలు వెంటనే చెల్లించాలని అన్నారు. ఏపీ వెలుగు మండల ఉపాధ్యక్షురాలు ఎండి షమ్మ, హేమలత, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కొత్త మాజేరు పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులు పంచాయతీ ఉద్యోగి పరంధామయ్యకు సమ్మె నోటీసులు బుధవారం అందించారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం రూ 20000 లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నామని ఆ సంఘం మండల కార్యదర్శి షేక్ మహబూబీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ (సిఐటియు) పిలుపు మేరకు ఉంగుటూరు మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెలో మండలంలోని కార్మికుల అందరం పాల్గొంటున్నామని తెలియ జేస్తూ బుదవారం ఎంఇఒ కార్యాలయంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు సిహెచ్ లక్ష్మి, చంటి, అన్నపూర్ణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణ కోసం జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు బాపులపాడు మండల కార్యదర్శి నల్లి ఆంజనేయులు పిలుపు నిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభ స్థానిక సిఐటియు కార్యాలయంలో కామ్రేడ్ కిరణ్ అధ్యక్షతన బుదవారం జరిగింది. ఈ మహాసభలో పాల్గొన్న ఆంజనేయులు మాట్లాడుతూ దేశ వ్యాప్త సమ్మె ద్వారా కార్మిక ఐఖ్యతను చాటడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక చేయాలని అన్నారు. అనంతరం నూతనకమిటీని ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు గా చందు నర్శయ్య, రాజనాల సురేష్, ఉపాధ్యక్షుడు, సహాయ కార్యదర్శులు గా బేతాళ ప్రసాద్, నీరుడి రమేష్,స్వర్ణ కిరణ్,చందురాజ, కోశాధికారి గా ఎర్రే రాము మరో 16 మంది కమిటీ సభ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల తొమ్మిదో తేదీన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు పిలుపునిచ్చారు. కంకిపాడు మండేపూడి నాగభూషణ రెడ్డి భవనంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే శివ నాగేంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శీలం నారాయణరావు, కౌలు రైతుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మరీదు సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు సమ్మె నోటీస్ అందజేశారు. బుధవారం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మర్ర పు పోలి నాయుడు ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి తోట శ్రీనివాసరావుకు సమ్మె నోటీసు అందజేశారు. లేబర్ కోళు రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టెండర్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ 21 వేలు చెల్లించాలని డిమాండ్లతో సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వై రమాదేవి, యూనియన్ నాయకులు ఎర్రంశెట్టి ఆదినారాయణ, ఎస్ శ్రీనివాసరావు, వై శ్రీనివాసరావు, జగన్, లక్ష్మి కుమారి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు మండలంలో మాట్లాడుతున్న నాయకులు

మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామ శివారు బ్రహ్మ లింగం చెరువు గట్టుపై సుమారు 30 సంవత్సరాలు యువకుడు అనుమానాస్పదస్థితిలో మరణించి ఉండడాన్ని గమనించిన స్థానికులు ఆత్కూరు పోలీసులకు బుధవారం సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న ఎస్సై చావా సురేష్ సదరు మృతుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్టుగా గుర్తించారు. అక్కడే ఒక పురుగుల మందు డబ్బా, ఒకకూల్ డ్రింక్ బాటిల్ ఉండడాన్ని గమనించారు. అక్కడ ఉన్న మోటార్ సైకిల్, సెల్ ఫోన్ ఆధారంగా మతుని ఆచూకీ కోసం వాకబు చేయగా, మతుడు గన్నవరం మండలం గోపవరపుగూడెం చెందిన కనికంటి హరినాథ్ గా గుర్తించారు. వెంటనే కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి మతదేహాన్ని పరిశీలించారు. మంగళవారం ఉదయం ఇంటి నుండి వెళ్లిపోయి ఇంతవరకు తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల గాలిస్తున్నట్లు చెప్పారు. మతుడు నడిపే పురుగుమందుల వ్యాపారంలో నష్టాలు రావడంతో అప్పుల పాలై మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని చెప్పారు. మతునికి ఇంకా వివాహం కాలేదు. మతుని తండ్రి అయిన రాంప్రసాద్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

పులిగడ్డలో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-అవనిగడ్డ : జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఉత్తర్వుల మేరకు అవనిగడ్డ డిఎస్పి టి. విద్యాశ్రీ ఆధ్వర్యంలో అవనిగడ్డ, చల్లపల్లి సిఐలు ఎస్సైలు సిబ్బందితో కలిసి బుధవారం పులిగడ్డలో కార్బన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తెల్లవారుజామున 3 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం నాలుగు గంటల వరకు సాగింది. ఈ కార్డెన్ సెర్చ్‌లో 197 ఇళ్లను తనిఖీ చేశారు. అలాగే వాహనాలు తనిఖీ చేయగా 27 బైకులు, ఒక ఆటో రిక్షాకు సరైన పత్రాలు లేనివిగా గుర్తించి వాటిని సీజ్ చేసినట్లు డి.ఎస్.పి తెలిపారు. ఈ వాహనాలను అవనిగడ్డ పోలీస్ స్టేషన్ కు తరలించి భద్రపరిచినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలకొండ చూడటమే తమ లక్ష్యం అని డీఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ సీఐ జి యువకుమార్, చల్లపల్లి సిఐ కె ఈశ్వరరావు, అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల ఎస్సైలు 75 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో గుర్రపు చెరువు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న వాసవి మాత ఆలయ నిర్మాణ పనులను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ఘంటసాల రాజమోహన్రావు ఆలయ నిర్మాణం గురించి ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు అద్దేపల్లి నాంచారయ్య, నంబూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి -నందివాడ : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నందివాడ ఎస్సై కె. శ్రీనివాస్ తెలిపారు. నందివాడ మండలం జనార్ధనపురం శివారు గుడివాడ నుండి హనుమాన్ జంక్షన్ వెళ్లే రోడ్డుపై బుధవారం రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు స్టాప్ బోర్డ్స్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటికే మండలంలోని పలు ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించామన్నారు. జనార్ధనపురం, పుట్టగుంట, తదితర ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నేషనల్ హైవే మీదుగా గుడివాడ హనుమాన్ జంక్షన్ నిత్యం వందల సంఖ్యలో లారీలు, టిప్పర్లు రాకపోకలు సాగిస్తుంటాయని, వాటి వల్ల ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా దాతల సహాయ సహకారంతో స్టాప్ బోర్డ్స్ రేడియం స్టిక్కర్లతో కూడిన డ్రమ్ములు ఏర్పాటు చేశామన్నారు.

నడకుదురులో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని నడకుదురు, ఆముదారులంక గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా రైతులతో క్షేత్ర సందర్శన చేసి సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవ సాయ అధికారి కే. మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ ఏడాది నారుమడి దశలోనే ఎలుకల ఉధతి గమనించమని, రైతులు తక్షణమే యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా ఎలుక నిర్మూలనతో పాటు ఖర్చుతో కూడా తగ్గుతుందని తెలిపారు. బ్రోమోడొయోలిన్ మందును విషపు ఎరగా తయారుచేసి 10 గ్రాముల చొప్పు చిన్న చిన్న పొట్లాలు కట్టి గట్ల వెంబడి పెట్టినట్లయితే ఎలుకల ఉధతి తగ్గుతుందని అన్నారు. పొలం గట్లపై కలుపు లేకుండా శుభ్రం చేసికొనట్లయితే ఎలుకల సంచారం, ఆవాసాలు తగ్గుతాయి అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, అధికారులు

నారుమడి చుట్టూ వి ఆకారంలో పక్షి స్తావరాలను రెండు మూడు చోట్ల ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఎలుకల సంచారం తగ్గుతుంది అన్నారు. ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. సుధారాణి రైతులకు ఎలుకలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డా. రేవతి,వి ఏ ఏ సాయి, రైతులు తదితరులు పాల్గొన్నారు

గుర్రపుడెక్క తొలగింపు

ప్రజాశక్తి - చల్లపల్లి : రైతులకు సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం వద్ద గుండేరు మేజర్ డ్రైనేజీలో గుర్రపు డెక్క, తూటికాడ నిర్మూలనకు డ్రోన్ ద్వారా మందు స్ప్రేయింగ్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండేరు మేజర్ డ్రైనేజీలో 19 కిమీ నుంచి 61.6కిమీ వరకూ ఆపరేషన్స్ అండ్ మైంటెనెన్సు పనుల నిధులు రూ.27.27 లక్షలతో పమిడిముక్కల మండలం ఫతేలంక నుంచి చల్లపల్లి మండలం మాజేరు వరకూ ఈ పనులు చేపట్టినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ విశేషంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు సబ్సిడీపై డ్రోన్లు అందిస్తున్నట్లు తెలిపారు. డ్రోన్ల వినియోగం ద్వారా వ్యవసాయ పనులు సులభతరం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, శ్రీకాకుళం డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, డీసీ వైస్ చైర్మన్ పరిశే చలపతిరావు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: లేబర్ కోడ్‌ల రద్దు, ఇతర సమస్యల పరిష్కారానికి ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల పిలుపునిచ్చారు. పట్టణంలోని డివిఆర్ నగర్‌లో బుధవారం జగ్గయ్యపేట సిఐటియు మండల సమావేశం డి.సుధారాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు అనే పేరుతో ఆశ, అంగన్వాడి వర్కర్లకు సంక్షేమ పథకాల్లో కోత విధిస్తున్నారన్నారు. కార్మికులను, ఉద్యోగులను మరింత అభద్రతలోకి నెట్టిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, నాయకులు కోటా రవికుమార్, వివి రాంప్రసాద్, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు పి శారద, ఎస్.కె హుస్సేన్ బి, మధ్యాహ్న భోజన యూనియన్ నాయకులు పద్మ, మదార్ బి, రాజ్యలక్ష్మి, ఎల్.లక్ష్మి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పారా ఎలకమ్మ తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ సిటీ:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ కంపెనీల లాభమే ధ్యేయంగా పని చేస్తుందని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు అన్నారు. గత ప్రభుత్వ అవినీతి ఒప్పందాలు రద్దు చేస్తామని, అవినీతిపరులను జైల్లో పెడతామన్న కూటమి ప్రభుత్వం నేడు అదే అవినీతి ఒప్పందాలను కొనసాగిస్తూ ప్రజల మీద భారాలేస్తుందని ధ్వజమెత్తారు. విద్యుత్ భారాలతో పాటు స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ఈ నెల 4న రమేష్ హాస్పటల్ ఎదురుగా ఉన్న ఏపీ సీపీడీసీఎల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అదే విధంగా కార్మిక హక్కులతో పాటు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పశ్చిమ నగర అధ్యక్షులు జి వెంకట్రావు. ఆదిరెడ్డి శ్రీకాంత్ పోల్ నాయుడు. మోహన్ తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు:** ఈ నెల 9న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా తాము కూడా సమ్మె చేపడుతున్నట్లు ఆశావర్కర్ల యూనియన్ (సీఐటీయూ) తిరువూరు మండలం కమిటీ సభ్యులు బుధవారం చౌటపల్లి, రాజుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లకు నోటీసులు అందజేశారు. ఆశా వర్కర్లు తమ సమస్యలను వైద్యాధికారులకు వివరించారు. నెలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధనకై సమ్మె చేపడుతున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు తెలిపారు. **నందిగామ:** మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో నందిగామ విద్యాశాఖ అధికారి పద్మా కు బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 9న నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అందూరి సుశీల, తాటి తులసమ్మ, దుర్గా పద్మ పాల్గొన్నారు.

తిరువూరులో...

జగ్గయ్యపేటలో...

విద్యా రంగానికి వరలక్ష్మి ఎనలేని కృషి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : విద్యాధరపురం బెజవాడ రాజారావు హైస్కూల్ సహ వ్యవస్థాపకులు, ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ గ్రేడ్-1 తెలుగు పండిట్ తవ్వా కనకదుర్గా వరలక్ష్మి చిరస్మరణీయులని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. వరలక్ష్మి సంస్మరణ సభ బుధవారం బెజవాడ రాజారావు హైస్కూల్ ప్రాంగణంలో జరిగింది. ఈ సభలో సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ భర్త రాజారావుతో కలిసి వరలక్ష్మి విద్యారంగంలో ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఎంఎస్‌ఎంఈ పరిశ్రమల సమాఖ్య గౌరవ అధ్యక్షులు బాయన వెంకట్రావు, గవర్నమెంట్ డెంటల్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ కొడాలి జయ రమేష్ మాట్లాడుతూ దశాబ్దాల తరబడి విద్యా సంస్థల్లో రాజారావు వరలక్ష్మి దంపతులు చేసిన సేవలను కొనియాడారు. ఈ సభలో సినియర్ సిటిజన్స్ అధ్యక్షులు మోతుకూరి వెంకేటేశ్వరరావు, తేలప్రోలు రాజా హైస్కూలు జాయింట్ సెక్రటరీ వీరయ్య గుప్తా, హిందూ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు కంచర్ల శ్రీనివాసరావు, పెంట్యాల అనిల్, చిట్టూరి విద్యాలయం కరస్పాండెంట్ చిట్టూరి ఆనంద రామ సుధాకర్ పాల్గొన్నారు.

నలుగురు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక కోసం అధికార వైసిపికి చెందిన నలుగురు కార్పొరేటర్లు తమ నామినేషన్ల పత్రాలను ఎన్నికల అదికారి, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) డాక్టర్ డి చంద్రశేఖర్‌కు బుధవారం అందజేశారు. మొత్తం ఆరుగురు సభ్యులక గాను, తొలిసారి నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల గడువు చివరి నాటికి మరో ఇద్దరు నామినేషన్లు దాఖలు చేస్తారని వైసిపి సభ్యులు తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో శీరంశెట్టి పూర్ణచంద్రరావు (55వ వార్డు), షేక్ రహమతున్నీసా (38 వార్డు), మొహమ్మద్ రెహనా నాహిద్ (19 వార్డు), పుప్పాల నరసకుమారి (21 వార్డు) ఉన్నారు. ఈ నెల 7వ తేదీ నామినేషన్లకు చివరి గడవు కాగా, 17వ తేదీ పోలింగ్ జరుగుతుంది. అదే రోజు ఫలితాలు వెల్లడిస్తారు.

క్షేమ జనరల్ ఇన్సూరెన్స్ భాగస్వామ్యం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: గ్రామీణ, వ్యవసాయ ఆధారిత వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా ప్రత్యేకంగా రూపొందించిన క్షేమ కిసాన్ సాథి బీమా పథకాన్ని అందించేందుకు కరూర్ వైశ్యా బ్యాంక్ (కేవీబీ), క్షేమ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ సంస్థలు వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి. అని ఇన్సూరెన్స్ సంస్థ హెడ్ కె . ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ, సెమీ అర్బన్ బ్యాంకింగ్ సామర్థ్యాలు, క్షేమ యొక్క సాంకేతికత ఆధారితమైన బీమా సేవల దన్నుతో అసంఖ్యాక కస్టమర్లకు సంపూర్ణ ఆర్థిక భద్రత కల్పించేందుకు ఇది తోడ్పడనుందని తెలిపారు.

మంచిని వివరించాలి : తాతయ్య

ప్రజాశక్తి-వత్సవాయి: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన మంచిని ఇంటింటికి వెళ్లి వివరించాలని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో టిడిపి అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు అధ్యక్షతన జరిగిన 'సుపరిపాలనకు తొలి అడుగు'పై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి హయాంలో రాష్ట్రం పూర్తిగా విధ్వంసానికి గురైందన్నారు. కూటమి ప్రభుత్వం విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. ఏడాది పాలనలో జరిగిన మంచిని అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించేందుకు చేపట్టిన కార్యక్రమాన్ని సమిష్టిగా విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, చిట్టూరి సుభాష్, దామాల పెద్దబాబు, సాగర్ల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని కొత్త వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మండపంలో టిడిపి మండల అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. అనంతరం 3వ వార్డులోని పుట్టబజార్ లో ఇంటింటికి తిరుగుతూ ఏడాదిలో కూటమీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, మైనేని రాధాకృష్ణ పాల్గొన్నారు.

వాహనాలకు ఫిట్‌నెస్ మ్యానువల్‌గానే ఇవ్వాలి

ప్రజాశక్తి-విజయవాడ: ఆటో, మోటార్ వాహనాలకు పాత పద్ధతిలోనే ఫిట్‌నెస్ మాన్యువల్‌గా చేయాలని, ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని కోరుతూ బుధవారం విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో డిటిసి కార్యాలయం వద్ద ఆర్‌టిఒ ఆర్.ప్రవీణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు మాట్లాడుతూ ఆటో, మోటార్ వాహనాలు ఫిట్‌నెస్ పద్ధతిని ప్రైవేట్ పరం చేయటంతో ఆటో, మోటార్ కార్మికులు నెలలు తరబడి తిరగాల్సి వస్తుందని, చిన్నచిన్న కారణాలతో నెలల తరబడి తిప్పుతున్నారని అన్నారు. ప్రతిసారి వెళ్లిన సందర్భంలో ఫిట్‌నెస్ చేయటం కోసం చలానా రూ.800 కట్టాల్సి వస్తుందని, దీంతో పాటు నాలుగు, ఐదు సార్లు కిరాయిలు మానుకొని తిరగటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఓలా, ఊబర్, ర్యాపిడ్ వంటి బడా కంపెనీల యాప్‌ల వల్ల కిరాయిలు తగ్గిపోయాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం పునరాలోచించి గతంలో లాగానే ఫిట్‌నెస్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.రూబెన్ కుమార్, ఎం.హనుమంతరావు, డి.కోటయ్య, ఎవి రెడ్డి, జి.శ్రీనివాసరావు, ఎస్.అనిల్, కె.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రోహిణికుసుమ, వెంకటేష్‌లకు అవార్డు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఎన్‌సిసిలో అత్యుత్తమ పనితీరు కనబరిచే క్యాడెట్‌లు, ఎఎన్‌ఒలకు ఇచ్చే ప్రతిష్టాత్మక డిడిజి అవార్డును విజయవాడ పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకులు, ఎన్‌సిసి లెఫ్టినెంట్లు ఆకురాతి వెంకటేష్, డా.సిహెచ్.వి. రోహిణి కుసుమలకు బుధవారం పివిపి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎన్సీసీ ఎయిర్ కమాండర్ నర్సింగ్ సైలాని అందచేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎన్‌సిసి గ్రూప్ కమాండర్ మోహన్ అగర్వాల్, పివిపి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శివాజీ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిణి కుసుమ, ఎ.వెంకటేష్‌లను పి.బి. సిద్ధార్థ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల అభినందించారు.

వైద్యులకు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ జగ్గయ్యపేట ఆధ్వర్యంలో పలువురు వైద్యులను బుధవారం సత్కరించారు. రాంకో సిమెంట్స్ వైద్యాధికారి రాజా కేశవ ప్రసాద్, కొవ్వాడ శ్రీకాంత్, ప్రభుత్వ వైద్యురాలు కే లక్ష్మి ప్రసన్న, జగనన్న కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి షైలా లను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీరాం బద రీ నారాయణ, కార్యదర్శి కాసిం సైదా, కోశాధికారి బండారి రవి, ఇతర సభ్యులు అమర్నాథ్, మేజర్ ఎస్వీవీ సత్యనారాయణ, మోహన్ బాబు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు పట్టణంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేశారు. అశో క్ నగర్ లో పేకాట ఆడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు మంగళవారం రాత్రి సిబ్బందితో వెళ్లి దాడి చేయగా నలుగురిని అదుపు లోకి తీసుకుని వారి నుండి 15,900 నగదు స్వాధీనం చేస్తన్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. నలుగురిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు చెప్పారు.

అందరి జీవితాల్లో యోగా భాగమవ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: యోగాంధ్ర-2025 ద్వారా జిల్లాలో తొమ్మిది లక్షల మందికి యోగాను చేరువ చేశామని, సమిష్టి కృషి ఫలితమైన ఈ విజయంలో అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ కీలక భాగస్వామ్యం అందించిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24 నుంచి జూన్ 12 వరకు ఉచిత వేసవి యోగా శిక్షణ శిబిరం జరిగింది. ఈ శిబిరంలో పాల్గొన్న 108 మందికి సర్టిఫికెట్లు అందించే కార్యక్రమం బుధవారం ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగింది. కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరై సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో, బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో ప్రత్యేక యోగా శిబిరాలు నిర్వహించడంలో అమరావతి యోగా కీలకపాత్ర పోషించిందని.. ఈ సంస్థ జిల్లాకు ఓ మంచి సంపద అని పేర్కొన్నారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి స్వచ్ఛమైన, మంచి ఆలోచనలు అవసరమని.. గొప్ప ఆలోచనలకు ఆస్కారం కల్పించేలా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే సత్తా యోగాకు ఉందని.. ఇంత మంచి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నందుకు అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. లినెగెటివ్ ఆలోచనలు దూరం:లి యోగా సాధన వల్ల నెగెటివ్ ఆలోచనలు దూరమై.. తనువు, మనసంతా పాజిటివిటీతో నిండిపోతుందని.. దీనిద్వారా ఆరోగ్యకర సమాజ నిర్మాణం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. జిల్లాలో ఖాళీ స్థలాలు, పార్కుల్లో యోగా సాధనకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. శారీరకంగా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మానసికంగానూ బలంగా ఉండాలంటే అది ఒక్క యోగాతోనే సాధ్యమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మిరియాల వెంకటేశ్వరరావు, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దాసరి కాశీవిశ్వనాథ్, రిటైర్డ్ డీసీపీ హరికష్ణ, కార్యదర్శి పీవీ రమణ, కోశాధికారి ఎ.లావణ్యకుమార్, యోగా గురువు అంకాల సత్యనారాయణతో పాటు యోగా సాధకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వ వేదికను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : న్యాయస్థానాల్లో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించే దిశగా మీడియేషన్ ఫర్ ద నేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీడియేషన్ అండ్ కన్సాలిడేషన్ ప్రాజెక్ట్ కమిటీ ఆదేశానుసారం ఏపీఎస్ఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో జూలై 1 వ తేదీ నుండి 90 రోజులపాటు మీడియేషన్ ఫర్ ది నేషన్ అనే పేరుతో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ డ్రైవ్ లో భాగంగా జిల్లాలో ఉన్న అన్ని కోర్టులలో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల సివిల్,ఎంసీ, డి వి సి కేసులు వివాహ సంబంధిత వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు, ఎం వి ఓ పిలు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు మీడియేషన్ కు పంపుతారని, , సదరు కేసులలో ఇరువర్గాల వారు సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. న్యాయవాదులు, కక్షిదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

హంసలదీవి బీచ్ గేట్లు మూసివేత

ప్రజాశక్తి-కోడూరు : వాతావరణ శాఖ వారి హెచ్చరికలను అనుసరించి హంసలదీవి బీచ్ గేట్లు మూసివేస్తున్నట్లు ఇంచార్జ్ ఫారెస్ట్ ఆఫీసర్ మోహిని విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ మార్పుల కారణంగా సముద్రపు అలలు ఎక్కువగా ఉండుట చేత, పిడుగులు పడే అవకాశం ఉన్నందున, పాలకాయ తిప్ప వద్ద హంసలదీవి బీచ్ గేట్లు మూసివేస్తున్నామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో మరలా గేట్లు ఎప్పుడు తెరిచేది తెలియపరుస్తామన్నారు. పర్యాటకులు గమనించి సహకరించాలని కోరారు.

రేపల్లె శ్రీనివాసరావుకు వికృర్తి పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రముఖులు రేపల్లె శ్రీనివాసరావు (బుల్లెట్ బాబు) ను ప్రముఖ పారిశ్రామికవేత్త కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు బుధవారం పరామర్శించారు. అవనిగడ్డ ఆరో వార్డులోని శ్రీనివాసరావు స్వగృహంలో శ్రీనివాసరావును విక్కు ర్తి పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాసరావు ఇటీవల హైదరాబాదులో సర్జరీ చేయించుకొని అవనిగడ్డకు వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది విక్కు ర్తి రామకష్ణ, పులి గడ్డ చంద్ర భూపతి నాంచారయ్య, పిరాటి రాంబాబు, రేపల్లె ఈశ్వరరావు, రేపల్లె ముసలయ్య, బర్మా బుజ్జి, బర్మా శ్రీనివాసరావు, బొప్పన హరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతకు చర్యలు చేపట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గన్నవరం: జాతీయ రహదారి భద్రత, సుందరీకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గన్నవరం మండలం, కేసరపల్లి గ్రామం బుడమేరు వంతెన వద్ద నుంచి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు జాతీయ రహదారి మార్గంలో గుంతలు, బుడమేరు వంతెనపై పగుళ్ల, డివైడర్ మీద పని చేయని విద్యుత్ దీపాలు, రహదారికి ఇరువైపులా పారిశుధ్యం నిర్వహణ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయమునకు నిత్యం ప్రముఖులు ప్రయాణాలు చేస్తుంటారని, సజావుగా ప్రయాణించేందుకు జాతీయ రహదారి మార్గంలో ఎటువంటి అసౌకర్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బుడమేరు వంతెనపై పగుళ్లను పరిశీలించి, వంతెనపై వర్షపు నీరు నిలవకుండా చూడాలని, నీరు బయటకు పోయేందుకు ఏర్పాటు చేసిన పైపుల్లో మట్టిని తొలగించాలని, అదేవిధంగా రహదారికిరువైపులా వర్షపు నీరు నిలవకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డివైడర్ పైన కొన్ని విద్యుత్ దీపాలు వెలగకపోవడం గమనించిన ఆయన వాటికి తక్షణమే మరమ్మతులు చేపట్టి అన్ని విద్యుత్ దీపాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ స్తంభాలకు సంఖ్యలు కేటాయించాలని, తద్వారా దీపాలు వెలగనప్పుడు సంఖ్య ఆధారంగా సూచనలు చేయడానికి వీలవుతుందన్నారు. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ పీడీ విద్యాసాగర్, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణరావు, డీపీఓ జె అరుణ, గన్నవరం తహశీల్దారు శివయ్య, ఎంపీడీవో స్వర్ణ లత పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

విరాళం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నిత్యాన్నదానానికి విరాళాలు వెల్లువలా వస్తున్నాయి. బుధవారం రావులపాలెం శివారు ఊబలంక గ్రామ వాస్తవ్యులు కొవ్వూరి రామకష్ణా రెడ్డి , ఉమ రాజశ్రీ దంపతులు జయిత్రి శ్రీ షణ్ముఖ పేరు మీద 50,116 రూపాయలు డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీ రామవరప్రసాదరావుకి నగదు రూపంలో అందదజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

పలువురు దర్శనం : మోపిదేవి గ్రామంలో ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని బుధవారం మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు దర్శించుకున్నారు. గర్భాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి ప్రసాదములను ఆలయ ఉప పర్యవేక్షణ అధికారి అచ్యుత మధుసూదన్ రావు అందజేశారు. అలాగే సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని విజయనగరం జిల్లా, గుర్ల మండలం, గొర్లే పేట కు చెందిన సమర్థ గురుసాయి సుందర మహారాజ్ స్వామీజీ దర్శించుకున్నారు.

నేత్రదానం

నాగేశ్వరరావు (ఫైల్)

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని వక్కలగడ్డకు చెందిన రైతు ప్రముఖులు దోనేపూడి నాగేశ్వరరావు వద్ధాప్య కారణంగా అనారోగ్యంతో మంగళ వారం రాత్రి మరణించారు. భౌతిక కాయాన్ని ఇబ్రహీంపట్నంలోని నిమ్రా కళాశాలకు నయనాలను, విజయవాడ ఎల్వి ప్రసాద్ ఆసుపత్రికి దానం చేశారు. తన శరీరం వృథాగా కాలిపోగూడదు, తాను మరణించిన తర్వాత నా శరీరం పదిమందికి ఉపయోగపడాలననే కోరికను జీవించు ఉన్నప్పుడే భార్య నిర్మాదేవి, కుమారుడు ఉమామహేశ్వరరావు, కుమార్తె రాధికలు తెలిపారు. ఆయన కోరిక మేరకు నాగాయలంకకు చెందిన సుదర్శి మానవ సేవా సంస్థ ద్వారా నేత్రదానం, శరీరదానం చేశారు. సేవా సంస్థ ద్వారా 15వ శరీర దానం, 237 నేత్రదానమని ప్రతినిధి తలశిల రఘు శేఖర్ తెలిపారు. నాగేశ్వరరావు భౌతికథయాన్ని పలువురు సందర్శించి నివాళులు అర్పించారు. .

శంకుస్థాపనలో పాల్గొన్న ఎంఎల్ఏ బుద్ధప్రసాద్

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.2.40 కోట్లతో రెండు తారు రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ శంకుస్థాపనలు బుధవారం చేశారు. రూ.కోటీ నలభై లక్షలతో జాతీయ రహదారి-216 నుంచి పూషడం వరకూ మూడు కిలోమీటర్ల తారురోడ్డు, రూ.కోటితో పూషడం నుంచి మల్లాయి చిట్టూరు వరకూ రెండు కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నండూరి రాజేంద్రప్రసాద్, సర్పంచ్ అంకం మారుతీరావు, మల్లాయి చిట్టూరు సర్పంచ్ ఆవుల రేవతి, యండకుదురు సర్పంచ్ ముళ్లపూడి పట్టాభి రామారావు పాల్గొన్నారు.

దంత శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండలం సింగలూరులో రెండు రోజుల పాటు నిర్వహించిన ఉచిత దంత వైద్యానికి విశేష ప్రజా స్పందన లభించింది. బుధవారం స్థానిక భాగ్య విదాత చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ బండారు శ్యామ్కుమార్, సరస్వతి దంపతుల ఆధ్వర్యంలో అత్యంత విలువైన రిమూవబుల్ కంప్లీట్ డెంచర్(తీసి పెట్టుకునే పూర్తి పళ్ల సెట్)లను ఉచితంగా అవసరమైన పేషెంట్లకు అందించారు. గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల రజతోత్సవ వేడుకల్లో భాగంగా సింగలూరు బండారు బ్రహ్మారావు, సీతామహాలక్ష్మి మెమోరియల్ కమ్యూనిటీ హాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మచిలీపట్నం, గుడివాడ, అంగలూరు, గుడ్లవల్లేరు, పెడన, గూడూరు, పెనమలూరు వంటి వివిధ ప్రాంతాల నుంచి ఈ కార్యక్రమానికి పేషెంట్లు హాజరయ్యారు. గుంటూరు సిబార్ డెంటల్ వైద్య విభాగం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్నె ప్రకాష్, హెచ్వోడీ డాక్టర్ కడియాల కష్ణకిషోర్తో పాటు వైద్యులు, సిబ్బంది 30మందికి పైగా ఈ వైద్య సేవలను అందించారు. గ్రామ కార్యదర్శి చాపరాల రాజేష్, గుడ్లవల్లేరు సాయి విద్యానికేతన్ అధినేత శింగంశెట్టి ఆదినారాయణ(చిన మాస్టారు), గ్రామస్తులు ఉద్దంటి శివనాగ మల్లేశ్వరరావు, కోటా పైడేశ్వరరావు పాల్గొన్నారు.

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారిణిగా సరళకుమారి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా ఇంటర్మీడిట్ విద్యా అధికారి ఎస్.సరళ కుమారి బుధవారం బాధ్యతలు చేపట్టారు. తొలుత జిల్లా కలెక్టర్ డి కె బాలాజీని ఆయన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలసి మొక్కను అందించారు.

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు తేజోన్మయి ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : జాతీయ ఫెన్సింగ్ (కత్తి సాము) ఛాంపియన్ షిప్ అండర్-12కు గన్నవరం చైతన్య స్పోర్ట్స్ క్లబ్ కు చెందిన కోట తేజోన్మయి ఎంపికైనట్లు క్లబ్ ప్రధాన కార్యదర్శి, శిక్షకులు ధనియాల నాగరాజు బుధవారం తెలిపారు. విజయ వాడ ఇందిరా గాంధీ మున్సి పల్ కార్పొరేషన్ స్టేడియంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల అండర్ 12 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో తేజోన్మయి కష్ణా జిల్లా నుండి ప్రాతినిద్యం వహించి కాంస్య పతకం సాధించినట్లు ఆయన తెలిపారు. ప్రతిభ కనబరిచిన ఈ క్రీడాకారిణి ని రాష్ట్ర సెలక్షన్ కమిటీ జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక చేసినట్లు కోచ్ నాగరాజు తెలిపారు.ఈ నెల 5 వ తేదీ నుండి మహారాష్ట్ర రాష్ట్రం నాసిక్ లో జరుగబోయే జాతీయ స్థాయి ఫెన్సింగ్ అండర్ 12 ఛాంపియన్ షిప్ పోటీలకు తేజోన్మయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు శాబర్ విభాగం నుండి ప్రాతినిద్యం వహిస్తుందని ధనియాల వివరించారు.కాగా గన్నవరం వి.యస్. సెయింట్ జాన్స్ స్కూల్ లో 6 వ తరగతి చదువుతున్న తేజోన్మయి గతంలో అండర్ 10 విభాగంలో భువనేశ్వర్ లో జరిగిన జాతీయ స్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొని రాణించింది. చక్కటి క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన తేజోన్మయి ని ఆమెకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన ధనియాల నాగరాజును ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం కార్యదర్శి కే.పి రావు, కష్ణా జిల్లా ఫెన్సింగ్ సంఘం కార్యదర్శి నాగం సతీష్ బాబు అభినందనలు తెలిపారు. అలాగే గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరావు,గన్నవరం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గరికపాటి శివ శంకర్, పి.ఆర్.కే ఫౌండేషన్ చైర్మన్ పారా రామకష్ణ, గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే.వి.ఆర్.కిషోర్ సెయింట్ జాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ అభినందించారు.

జనవాణిలో వినతుల స్వీకరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : కృష్ణా జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, మచిలీపట్నం నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ జనవాణి కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు. మంగళగిరిలోని జనసేన కార్యాలయం వద్ద జరిగిన జనవాణి జనసేన భరోసా కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యల పరిష్కారాన్ని కషి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుండి గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కొరకు మంగళగిరి జనసేన కార్యాలయానికి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు వస్తున్నారని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గళ్ళా తిమోతి,గడ్డం రాజు, మహమ్మద్ సమీర్ పాల్గొన్నారు.

క్వారీల దుమ్ము నుంచి పంట పొలాలను కాపాడండి

రైతుల ఆందోళనకు రైతు సంఘం మద్దతు

ప్రజాశక్తి-కంచికచర్ల: క్వారీల నుంచి వచ్చే దుమ్ము ధూళి నుండి పంట పొలాలు కాపాడటంతో పాటు, క్రషర్, క్వారీ యజమానుల వేధింపుల నుండి కాపాడాలని బాధిత రైతులు ఆందోళన చేపట్టారు. పరిటాల పరిధిలో, రాతి, క్వారీ, క్రషర్ నుండి వచ్చే దుమ్ము ధూళి వల్ల పంట పొలాలు పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవటంతో క్వారీల వద్ద టెంట్లు ఏర్పాటు చేసి రైతులు, కౌలు రైతులు, రైతు కూలీలతో తమ సమస్యల సాధన కోసం నిరసన దీక్ష చేపట్టారు. రైతులు మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెడుతున్న క్వారీ యజమానులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. మైనింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తిన వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాచేటి వాగు ఆక్రమణలను తొలగించాలని, సాగర్ కాలవలను పునర్ధించాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చే వరకు దీక్షా శిబిరం నుండి కదిలేది లేదని తేల్చి చెప్పారు. కాలువలు పూడ్చడంతో నీటిపారుదలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వ్యవసాయం కనుమరుగైపోయే ప్రమాదం పొంచి ఉందని, క్వారీల నుండి వచ్చే పొల్యూషన్ నుండి రైతుల పంటపొలాలను కాపాడాలని, ఎన్ఎస్‌పి కాలువలను మింగేసి అక్రమ రోడ్లను నిర్మించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల నరసింహారావు, బొడెపూడి రామారావు, ఆకుల కుటుంబరావు, పకీరయ్య, జమ్మల దుర్గ, బండ్ల నాగేశ్వరరావు, మార్త సాంబయ్య, కర్ల వెంకటేశ్వరరావు, బండ్ల నాగేశ్వరరావు, బండ్ల ఓంకార్ బాబు తదితర రైతులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

క్వారీ నుండి వచ్చే దుమ్ము ధూళి వల్ల పంట పొలాలు బాధితులను ప్రభుత్వం ఆదుకొని, నిబంధనలు పాటించని కచవారూ, క్రషర్ లను మూసి వేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయంలు డిమాండ్ చేశారు. బుధవారం రైతుల చేపట్టిన నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి, బాధిత రైతులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం మహేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం అభిమాని మాధవరెడ్డి మృతి

ప్రజాశక్తి-గంపలగూడెం: కొత్తపల్లి గ్రామానికి చెందిన సిపిఎం అభిమాని బొమ్మారెడ్డి మాధవరెడ్డి (74) బుధవారం మరణించారు.

మాధవరెడ్డి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం బస్సు షెల్టర్ నిర్మాణానికి తన తండ్రి గోపిరెడ్డి జ్ఞాపకార్థం స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. కుమారుడు రామకృష్ణారెడ్డి సిపిఎం మండల కమిటీ సభ్యునిగా కొనసాగుతున్నారు. మాధవరెడ్డి మృతి పట్ల సిపిఎం రాష్ట్ర నాయకులు బిఆర్ తులసీరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సానికొమ్ము నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా నాయకులు గువ్వల సీతారామిరెడ్డి సంతాపం తెలిపారు. తిరువూరు లయన్స్ క్లబ్ సభ్యుడు గోగిరెడ్డి కృష్ణారెడ్డి చొరవతో మాధవరెడ్డి నేత్రాలను దానం చేశారు. విజయవాడకు చెందిన ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి సిబ్బంది నేత్రాలను సేకరించునున్నట్లు కృష్ణారెడ్డి తెలిపారు.

రోడ్డు బాగు చేయాలని ఆందోళన

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల లోఎన్టీఆర్ జూనియర్ కాలేజీ రోడ్డును సీసీ రోడ్డు వేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు

ఆందోళన చేపట్టారు కళాశాలకు వెళ్లే రహదారి అధ్వానంగా మారి ఏ చిన్నపాటి వర్షం వచ్చినా బురద చేరి విద్యార్థులు రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. దీంతో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ షేక్ జాహిద, నాయకులు దీపికా, తులసి,వరలక్ష్మి,అంకిత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు

ప్రజాశక్తి-తిరువూరు: మండలంలోని మునకుళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను బుధవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు వీడ్కోలు పలికారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు డిగా పనిచేసి ముష్టికుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలకు వెళ్లిన బెల్లంకొండ వీరభద్రరావును, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బాబాసాహెబ్, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు మీనుగు రాంబాబు, ఆంగ్ల ఉపాధ్యాయిని రేణుకలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ పోటీలకు ఏకత్వ విద్యార్థులు

ప్రజాశక్తి- నందిగామ: ఉమ్మడి కష్ణా జిల్లా వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలో గత సంవత్సర కాలం నుండి ఏకత్వా పాఠశాల కేంద్రంగా కోచ్ విజయ్ కుమార్ గోగులమూడి శిక్షణ ఇచ్చిన విద్యార్థులు జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీల్లోనే కాకుండా రాష్ట్ర

స్థాయిలోని వివిధ విభాగాలలో జరిగిన పోటీల్లో కూడా పాల్గొని సత్తా చాటి జాతీయ ఫెన్సింగ్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఉప ప్రధాన ఉపాధ్యాయులు ఐశ్వర్య సాంబశివన్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ పాల్గొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను అభినందించి శు భాకాంక్షలు తెలిపారు.

బిర్లా ఓపస్ పెయింట్స్ ప్రచారం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఆదిత్య బిర్లా గ్రూపునకు చెందిన గ్రాసిమ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలోని బిర్లా ఓపస్ పెయింట్స్, 'దునియా కో రంగ్ దో' అనే వారి కొత్త బ్రాండ్ ప్రచారాన్ని ప్రారంభించింది అని సంస్థ ఇంచార్జి మూర్తి తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. కాలాతీత స్మారక చిహ్నాలకు ప్రాణం పోసే ఈ హదయపూర్వక జాతీయ చొరవ ఐకానిక్ గేట్‌వే ఆఫ్ ఇండియాతో ప్రారంభమవుతుందని అన్నారు. ఓపస్ బాయ్ ను పరిచయం చేసిన ప్రీమియర్ ప్రచారం విజయంపై ఆధారపడి, కొత్త ప్రచారం సెలెబ్రేటింగ్ కలర్స్ ఆఫ్ ఇండియా, 'దునియాకో రంగ్ దో' కథనం యొక్క పరిణామమని తెలిపారు. ఇది దృష్టిని మరింత ముందుకు తీసుకెళ్తూ, ఖాళీలను మాత్రమే కాకుండా దృక్కోణాలను కూడా మార్చే రంగు శక్తిని హైలైట్ చేస్తుంది అన్నారు. ఐకానిక్ స్మారక చిహ్నాలను తిరిగి ఊహిస్తూ, ఈ ప్రచారం అందం అద్భుతాలకూ, కథనాలకూ మార్గం ఎలా చూపిస్తుందో వివరిస్తుందని తెలిపారు.

4న స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ధర్నా

కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజలకు ఉరితాళ్లుగా తయారయిన స్మార్ట్ మీటర్లను ఇళ్లకు ఏర్పాటు చేయవద్దని కోరుతూ కృష్ణలంక 22వ డివిజన్ సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ బుధవారం విస్తృత స్తాయిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ఎపిసిపిడిసిఎల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో డివిజన్‌లోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. స్మార్ట్‌మీటర్లను వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత ఎన్నికలకు ముందు స్మార్ట్‌మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన నేటి సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు మాట మార్చివేసి, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం స్మార్ట్‌మీటర్లను ఇళ్లకు కూడా బిగించడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. ఎన్నికల హామీలను విస్మరించి, స్మార్ట్‌మీరట్లను బిగిస్తున్న దానికి నిరసనగా ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని, సిపిఎం నిర్వహించే ఆందోళనలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు కాయల లక్ష్మణరావు, వాజ శ్రీనివాసరావు, తూబాటి తాండవ కృష్ణ, గోకా సూర్యనారాయణ, కొమ్మూరి ఆనంద్, తులుగు సూరిబాబు, ఎస్ బాపనయ్య, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ఈ నెల 4వ తేదీన ఎపిసిపిడిసిఎల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ కృష్ణలంక 21వ డివిజన్‌లో సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు కోరాడ రమణ, చెక్క వెంకటేశ్వరరావు, కె లక్ష్మణ, ప్రశాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్రవ్యాప్త నిరసన

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: రాష్ట్రంలోని కొంత మంది అధికారులు తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలు, విద్యాహక్కు చట్టం దరఖాస్తు దారులను తగిన ధ్రువీకరణ లేకుండా చేర్చుకోవాలని బలవంతం చేయడం, షోకాజ్ నోటీసులతో వేదించడం, గుర్తింపును రద్దు చేస్తామని బెదిరించడం లాంటి చర్యలకు నిరసనగా రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలను గురువారం మూసివేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె. తులసి విష్ణు ప్రసాద్, ఇండిపెండింట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీకాంత్ బాబు, యునైటెడ్ ప్రైవేట్ ఇండి పెండింట్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, యునైటెడ్ ప్రైవేట్ స్కూల్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ మహంతి తెలిపారు. ఈ నిరసన ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, అధికారుల తీరుకు నిరసనగా చేస్తున్నామని తెలిపారు.

రెండు లారీలు ఢీకొని డ్రైవర్లకు గాయాలు

ప్రజాశక్తి-విజయవాడ: కృష్ణలంక సత్యంగారి హోటల్-బందర్ లాకుల మధ్య జాతీయ రహదారిపై బుధవారం ఉదయం రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో రెండు లారీల డ్రైవర్లు తీవ్రమైన దెబ్బలతో ప్రాణాపాయ స్థితిలో ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సన్‌ఫ్లవర్ ఆయిల్‌తో కూడిన లోడు లారీ కాకినాడ నుంచి విజయవాడ రూరల్ గొల్లపూడికి వెళ్తుంది. అలాగే పార్సిల్ లోడు లారీ విజయవాడ పిఎన్ బస్‌స్టేషన్ వైపు నుంచి తణుకు వెళ్తుంది. 47 నెంబర్ గల విద్యాధరపురం బస్‌డిపోకు చెందిన ఆర్టీసి బస్సు మంగళగిరి నుంచి విజయవాడ పిఎన్ బస్‌స్టేషన్ వైపు వస్తోంది. ఈ క్రమంలో సన్‌ఫ్లవర్ ఆయిల్‌తో కూడిన లోడు లారీ అతి వేగంగా వస్తూ సత్యంగారి హోటల్ సెంటర్‌కు వచ్చే సరికి అదుపు తప్పి, దాని ముందు వెళ్తున్న ఆర్టీసి బస్సును ఢీకొట్టింది. అదే వేగంతో రెండు అడుగుల ఎత్తున డివైడర్‌ను ఢీకొట్టి ఎదురుగా వస్తున్న పార్సిల్ లోడ్ లారీని ఢీకొట్టింది. రెండు లారీల క్యాబిన్లు నుజ్జునుజ్జు అయ్యి క్యాబిన్లలోనే డ్రైవర్లు బి నాగార్జున, ఎంసి కృష్ణ ఇరుకుపోయారు. వీరిద్దరినీ క్రేన్ సాయంతో బయటకు తీసి అంబులెన్స్‌లో ప్రభుత్వ వైద్యశాలకు తరలించిన

వైద్యచికిత్సలు అందిస్తున్నారు. అలాగే ఆర్టీసి బస్సును కూడా లోడు లారీ బలంగా ఢీకొట్టిన ఘటనలో రెండు అడుగుల ఎత్తు ఎగిరి పడిందని, ఈ ఘటనలో ఆర్టీసి బస్సు డ్రైవర్ ఎం.ఎస్ వాసన్ తలకు బలమైన దెబ్బతగిలినట్లు కండెక్టర్ కిరణ్ తెలిపారు. ఇదే బస్సులో 15 మంది ప్రయాణికులున్నారని, మరికొంత బలంగా ఆర్టీసి బస్సును లారీ ఢీకొట్టినా ఘోర ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు చెబుతున్నారు. ట్రాఫిక్ సిఐ బాలమురళీకృష్ణ, కృష్ణలంక పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను ప్రభుత్వ వైద్యశాలకు పంపించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-విజయవాడ రూరల్

గన్నవరం నియోజకవర్గం టిడిపి బీసీ నాయకులు సర్నాల బాలాజీ జన్మదినం సందర్భంగా విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామం కాజా వినయ్ బాబీ, అంగిరేకుల సాయిరామ్ ఆధ్వర్యంలో చైతన్య బ్లడ్ బ్యాంకు సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి రమణ, బొప్పన హరికృష్ణ , అంగింకుల గంగాధర్‌రావు, దాసరి సాంబశివరావు, సర్నాల రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందగా ఇద్దరికి గాయాలైన సంఘటన చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరవరం గ్రామం వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై బుధవారం జరిగింది. హైదరాబాద్ ఎల్బీనగర్‌కు చెందిన జనంపల్లి సాత్విక్ (15) తన తల్లి శశికళ, అక్కతో కలిసి హైదరాబాదు నుండి విజయవాడ కారులో వెళుతుండగా మండలంలోని గౌరవరం గ్రామం వద్ద కారు టైరు పంచర్ కావడం వలన కారు డివైడర్‌కు ఢీకొని సాత్విక్ మృతిచెందాడు. కార్ డ్రైవింగ్ చేస్తున్న శశికళ, కుమార్తెకు స్వల్ప గాయాలయ్యాయి. మృతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని గౌరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నందిగామ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి డి సాంబశివరావు బుధవారం అకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ప్రభుత్వ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ, నిరంతరం విజయవంతం చేయాలని, పిల్లల నమోదును పెంచాలని బడి ఈడు పిల్లలు ఎవరూ కూడా బయట ఉండకూడదని ఉపాధ్యాయులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని గద్దె సూర్యకుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఏడాది పాలనపై కరపత్రాలు పంపిణీ

బందరులో కరపత్రాలు అందిస్తున్న మంత్రి కొల్లు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : చేసిన మంచిని ప్రజలకు చెప్పుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, పాలకులపై ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం మచిలీ పట్నంలోని సుల్తానానగరం గ్రామంతో పాటు నగర పరిధిలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. సామాన్యుల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ప్రత్యేకంగా తల్లికి వందనం పథకం గురించి లబ్దిదారులు హర్షం వ్యక్తం చేస్తునట్లు మంత్రి తెలిపారు. అలాగే ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అనంతరం సుల్తానగరంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మంత్రి కొల్లు రవీంద్ర పరిశీలించారు. అక్కడి విద్యార్ధులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : "సుపరి పాలన - తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ" కార్యక్రమాన్ని గన్నవరం గౌడ పేటలో బుధవారం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రారం భించారు. ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన అభివద్ధిని మహిళలకు వివరించారు. పథకాలతో కూడిన కరపత్రా లను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : కృత్తివెన్ను మండలం ఇంతేరు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను పెడన శాసనసభ్యులు కాగిత కష్ణ ప్రసాద్ తెలియజేశారు. పెడన నియోజకవర్గ పరిశీలకులు గొట్టిముక్కల రఘురామరాజు , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : వైసీపీ ఐదేళ్ళ పాలనతో అధోగతి పాలైన రాష్ట్రాన్ని అభివద్ధి దిశగా పయనించేలా కూ టమి ప్రభ్రుత్వం కషిచేస్తుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం కలవపాములలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ కారాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో సంవత్సర కాలం లో కూటమి ప్రభుత్వం చేసిన అభివద్ధి, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. టీడీపీ రాష్ట్ర

గన్నవర మండలంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ

ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్, ఎంపీపీ చీలికల్పన, సర్పంచ్ సుబ్రమణ్యేశ్వరరావు, తహసీల్దార్ సురే శ్ కుమార్, ఎంపీడీవో శేషగిరిరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : గుడివాడలో సుపరిపా లనకు తొలి అడుగు కార్యక్రమాన్ని 3వ వార్డులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వ రావుతో కలసి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడ నియోజక వర్గంలోని గ్రామాల్లో, వార్డుల్లో డ్రైన్లు, తాగునీటి సమస్యను మెరుగుపర్చేందుకు కషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, ఎన్‌టిఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు** : పామర్రు పట్టణంలోని కొబ్బరి తోట, తదితర ప్రాంతాల్లో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పర్యటించారు. అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, మాజీ ఎంపీపీ గొట్టిపాటి లక్ష్మీ దాస్ పామరు పట్టణ టిడిపి అధ్యక్షుడు పరసా సుబ్రహ్మణ్యం నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో ఎత్తిపోతలకు మోక్షం : ఉమా

ప్రజాశక్తి-నందిగామ: కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ వేదాద్రికి మోక్షం లభించిందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. రైతులు, టీడీపీ నాయకులతో కలిసి వేదాద్రి - కంచల ఎత్తిపోతల పథకాన్ని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో నిధులు మంజూరు చేయకపోవడంతో మరమ్మత్తులు నోచుకోక మూలనపడిన నందిగామ, జగ్గయ్యపేట నియోజక వర్గాలకు సాగునీరు అందించే వేదాద్రి - కంచల ఎత్తిపోతల పథకానికి కూటమి ప్రభుత్వంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నిధులు కేటాయి స్తున్నట్లు ప్రకటించడంతో మోక్షం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ ప్రెసిడెంట్ కోట వీరబాబు, డిసి కమిటీ చైర్మన్ రాచకొండ చంద్రశేఖర్, టిడిపి టిడిపి మండల అధ్యక్షుడు వీరాస్వామి, టిడిపి నాయకులు ఉన్నం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో బుధవారం టిడిపి కార్యాలయంలో ఇంటెన్సిఫైడ్ టీబీ కాంపెయినింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ టీబీ అనేది అంటూ వ్యాధి అని, గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తుందని, ఈ వ్యాధి పై సరైన అవగాహన లేకపోవడం వలన చాలామంది వ్యాధి బారినపడి ఇబ్బంది పడుతున్నారని, ప్రజల్లో వున్న అపోహలను తీసివేసి క్రమం తప్పకుండ టీబీ మందులు వాడితే టీబీ వ్యాధిని నివారించ వచ్చన్నారు. సూపర్వైజర్ జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్తంభించిన సేవలు

- నిలిచిపోయిన మంచినీటి సరఫరా వ్యవస్థ
- డిపోకే పరిమితమైన చెత్తతరలింపు వాహనాలు
- వారం రోజుల నుంచి సమ్మెలో కార్మికులు
- పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి-విజయవాడ : ఇంజినీరింగ్ కార్మికులు దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నా...కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. చాలీ చాలనీ అతి తక్కువ వేతనాలు, దుర్గంధపూరిత, ప్రమాదకరమైన పరిస్తితుల్లో పనులు చేస్తూన్నా కూటమి ప్రభుత్వం కనికరించడం లేదు. ఇంజినీరిగ్ కార్మికుల గోడు అరణ్యరోదనగా తయారయింది. పని ప్రదేశాల్లో ప్రమాదాలకు గురిఅవుతూ...ప్రణాలు పోతున్నా...వెహికల్ డిపోలోని చెత్త తరలింపు వాహనాల మరమ్మతుల సమయములో ప్రమాదాలకు గురిఅవుతున్నా, వేతనాలు చాలక...అప్పులపై కుటుంబాలు అతి కష్టంపై గడుపుతున్నా ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయింది. ఈనేపధ్యంలో జీఓ నెంబర్ 36 ప్రకారం తమ వేతనాలు రూ. 21 వేలు, రూ. 24 వేలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ గత వారం రోజుల నుంచి ధర్నా చౌక్‌లో వందలాది మంది ఇంజినీరింగ్ కార్మికులు వివిధ రూపాల్లో సమ్మె చేస్తూ రోడ్డు బాట పట్టారు. విజయవాడ నగరపాలక సంస్థలోని వివిధ సెక్షన్లలో పనులు స్తంభించిపోయినా...కార్మికులు రోడ్డు బాట పట్టి ఆందోళన చేస్తున్నారు. గత ఎన్నికల సమయములో ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కింది. . ఇటువంటి నేపద్యంలో ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకునేందుకు వందలాది మంది ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నారు. వెహికల్ డిపోలోని 56 మంది మెకానిక్స్, హెల్పర్స్, 500 మంది వాటర్ సప్లై కార్మికులు, 220 మంది పార్కు సెక్షన్, అలాగే 30 మంది టౌన్‌ప్లానింగ్, మరో 30 మంది వీధిలైట్లు సెక్షన్‌లో విధులు నిర్వర్తిసున్నారు. వారం రోజుల నుంచి కార్మికులందరూ సమ్మె బాటపట్టినా...ఎక్కడికక్కడ ఆయా సెక్షన్లలో పనులు స్తంభించిపోయి, నగర ప్రజలు పలు రూపాల్లో ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడ నగరంలోని 13 కొండ ప్రాంత డివిజన్లలోని వేలాది కుటుంబాలకు బూస్టర్ల ద్వారా నీటి సరఫరా వ్యవస్థ స్తంభించింది. మొగల్రాజపురం, పటమట, గుణదల, వన్‌టౌన్ తదితర ప్రాంతాల్లో నీరు సరఫరా ఆగిపోయిందని ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధిలైట్లు వ్యవస్త సరిగా పని చేయడం లేదు. బిఆర్‌టిఎస్ రోడ్డు, కృష్ణలంక హైవే, వారధి తదితర ప్రాంతాల్లో విద్యుత్ లైటింగ్ వ్యవస్థ పని చేయడం లేదు. మెకానిక్స్ అందరూ సమ్మెలో ఉండటంతో నిత్యం మరమ్మతులకు గురయ్యే వెహికల్ డిపోలోని వాహనాలు మరమ్మతులు లేక అత్యధిక చెత్త తరలింపు వాహనాలు డిపోకే పరిమితం అయ్యాయని ఇంజనీర్లు వ్యక్తం చేస్తున్నారు.కంప్యూటర్ ఆపరేటర్లు అందరూ కూడా సమ్మె చేస్తుండటంతో ఆయా సెక్షన్లకు సంబంధించిన సమాచారాన్ని అప్‌లోడ్ చేసే పరిస్తితి లేకుండా పోయింది. ఇప్పటికయినా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే శానిటేషన్ కార్మికులను కూడా కలుపుకొని అన్ని స్తాయిల్లో పనులు స్తంభింప చేసి, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఇంజినీరింగ్ కార్మికులు స్పష్టం చేస్తున్నా...ప్రభుత్వం మాత్రం కనీసమైన చర్చలు కూడా జరపకుండా మొద్దు నిద్ర పోతుందనికార్మిక సంఘాలు మండిపడుతున్నాయి.

వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్న మునిసిపల్ కార్మికులు

వరినారు పెంపకంపై అవగాహన

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలో ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తల బృందం బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు నారుమడుల పెంపకంలో అవగాహన కల్పించారు. స్థానిక మోపిదేవి కేవీకే సమన్వయ కర్త డా. సుధా రాణి , సస్యరక్షణ శాస్త్రవేత్త డా రేవతి వరి నారు మడులను పరిశీలించి, ప్రస్తుత కాలంలో వరి నారు మడులలో ఇనుము, జింకు ధాతు లోపములు ఉన్నాయని గుర్తించారు. జింకు ధాతు లోప సవరణకు లీటరు నీటికి 2 గ్రా. జింకు సల్ఫేట్ ను పిచికారీ చేసుకోవాలని, ఇనుము ధాతు లోప సవరణకు లీటరు నీటికి 20 గ్రా. అన్నబేధి మరియు 2 గ్రా. నిమ్మ ఉప్పు కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలని డా. సుధా రాణి రైతులకు తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు నాగబాబు, మౌనిక, తేజశ్రీ, యశ్వంత్, నిహారిక, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యుత్ పై అవగాహన పెంచుకుని ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఏపీసీపీడీసీ ఎల్ ఉయ్యూరు డివిజన్ ఈఈ డి. కష్ణనాయక్ అన్నారు. జాతీయ విద్యుత్ భద్రత వా రోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం ఉయ్యూరులో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఈఈ కార్యాలయం నుండి ప్రధాన సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి పలుసూచనలు చేశారు. ఈసందర్భంగా కృష్ణనా యక్ మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యుద్ఘాతాలకు గురయ్యే ప్రమాదం ఉందని, గృహాల్లో విద్యుత్ పరికరాలు వాడేప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం పలు సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఏఈఈ హేమకుమార్, ఏఈ బసవశాస్త్రులు పాల్గొన్నారు.

తాడిగడపలో కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-కంకిపాడు : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, పెనమలూరు శాసన సభ్యులు బోడె ప్రసాద్‌తో కలిసి తాడిగడపలో బుధవారం పర్యటించారు. రహదారులు భవనాలు, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులతో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సమీపంలో బందరు కాలువపై వంతెన నిర్మాణం గురించి స్థల పరిశీలన చేసి, కాలువ గట్టు రహదారి వెంబడి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను పరిశీలించారు. అనంతరం వారు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి చేరుకుని వంతెన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై మ్యాపులను పరిశీలించి చర్చించారు. ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మోహన్ రావు,రహదారులు భవనాలు ఎస్ఈ భాస్కరరావు, తాడిగడప మున్సిపల్ కమిషనర్ షేక్ నజీర్, అధికారులు పాల్గొన్నారు.

పోషక తోటల పెంపకంపై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు డాక్టర్. కేఎల్‌రావు కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం షెడ్యూల్ కులాల వారికి పోషక తోటల పెంపకం కొరకు వివిధ రకాల తీగజాతి కూరగాయలు, మొక్కజాతి కూరగాయలు, ఆకు కూరలు ఎ.న్టీ.ఆర్ జిల్లాలలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన 30 మంది లబ్ధిదారులకు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్.కే. అచ్యుతా రాజు అధ్యక్షతన డాక్టర్.ఆర్ ప్రభావతి (గృహ విజ్ఞాన విభాగపు శాస్త్రవేత్త) సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ఇతర కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొని పోషకాహార పెరటి పెంపకం, సేంద్రియ వ్యవసాయం, ఖరీఫ్ పంట కాలంలో వివిధ రకాల యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడి కోసం తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి హాజరైన గ్రామీణ మహిళా రైతులకు వివరించారు.

అనాథలకు అన్నదానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మధు సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అనాథలు, ఆదరణ లేని వారికి బుధవారం కైలా వీర వర్ధన్ రాజు ఆర్థిక సహకారంతో భోజనం ప్యాకెట్లు అంద జేశారు. కర్ర సుందర్ రావు, రవికుమార్, షేక్ జిలాని, మధు ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

స్కేటింగ్‌లో కెబిఎన్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జూన్ 19 నుండి 23 వరకు కోల్‌కతాలో జరిగిన తొమ్మిదవ జాతీయ స్కేటింగ్ ర్యాంకింగ్ ఛాంపియన్ షిప్‌లో తమ విద్యార్థి సిహెచ్.రత్నరాజ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అనేక మెడల్స్ సాధించాడని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ రత్నరాజ్ మూడు వేల మీటర్ల రోడ్ రేస్‌లో గోల్డ్ మెడల్, వెయ్యి మీటర్ల రోడ్ రేసులో సిల్వర్ మెడల్, వన్‌లాప్ రోడ్ రేస్‌లో బ్రాంజ్ మెడల్ సాధించాడన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి. శ్రీనివాస్, హిందూ హైస్కూల్ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్ రమేష్, ఎం.వెంకటేశ్వరరావు, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఎన్‌ఆర్‌ఈజిఎస్ బృందం ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ, అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ స్థాయిలో ఉపాధి శ్రామికులకు ఉన్న హక్కులు, సౌకర్యాలు, రాజీలేని పని, వేతన రేటు అంశాలపై అవగాహన కల్పించారు. ఉపాధి శ్రామికులు తమ వంద రోజుల పని దినాలు పూర్తి చేసుకొని ఉపాధి పొందాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ ఐఐటి డైరెక్టర్ జి.శ్రీకాంత్, కూటమి నాయకులు ఎం.నాగేశ్వరరెడ్డి, కనకారావు, ఎపిఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం గ్రామంలోని ఎస్సీ ఏరియాలో వెల్‌నెస్ సెంటర్ వద్ద డ్రైనేజీలో పేరుకు పోయిన పూడిక వల్ల రోడ్డు పైకి మురుగు నీరు రావడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ స్థానిక అధికారులతో మాట్లాడి డ్రైనేజీ పనులను దగ్గర ఉండి పర్యవేక్షించి బాగు చేయించారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు

వెలంపల్లిని కలిసిన వైద్య విద్యార్థులు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : తాము చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపి వైద్య విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారానికి సహకరించాలని మెడికోలు మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్‌రావుకు విజ్ఞప్తి చేశారు. స్థానిక బ్రాహ్మణ వీధిలో గల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులు వెలంపల్లి శ్రీనివాస రావు ని కలిసి తమ సమస్యలు తెలిపి వినతిపత్రం ఇచ్చారు. గురువారం విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే నిరసనకు మద్దతు తెలపాలని కోరారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-నందిగామ: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని

గొల్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ కే.అనిత పేర్కొన్నారు. బుధవారం ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రతి ఒక్కరికి జలుబు దగ్గు జ్వరము తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వైరల్ ఫీవర్, మలేరియా డెంగ్యూ ఇతర వ్యాధులు కూడా వస్తున్నాయని ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కాచి చల్లార్చిన మంచినీటిని తాగాలని కోరారు. డ్రైనేజీలు మురుగు నీరు నిల్వ ఉండకుండా పూడిక తీయించాలని, చెత్తాచెదారం వీధుల్లో లేకుండా శానిటేషన్ చేయించుకోవాలని సూచించారు.

ఇంజినీరింగ్ కార్మికులకు మద్దతుగా రాష్ట్రవ్యాప్త ఉద్యమం

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-విజయవాడ: మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో మునిసిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె ఎనిమిదో రోజు బుధవారం కొనసాగింది. ధర్నా సెంటర్‌లో వాటర్ సెక్షన్‌లోని కార్మికులు వారు పని చేసే పనిముట్లతో పని చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 4వ తేదీ నుంచి పారిశుధ్య కార్మికులను కూడా కలుపుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇంజినీరింగ్ కార్మికులకు మద్దతుగా కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి విజయవాడలో పెద్ద బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే ఆ తరువాత పారిశుధ్య కార్మికులను రంగంలోకి దించి మొత్తం శానిటేషన్ నిర్వహణ దగ్గర నుంచి అన్ని రకాల పనులను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ఇంజినీరింగ్ కార్మికులకు రూ. 21 వేలు, 24 వేలు వేతనంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేసేంత వరకు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. జీవో నెంబర్ 36 ప్రకారం పార్కు సెక్షన్ కార్మికులకు వేతనాలు పెంచాలని జీవోలో పేర్కొన్నప్పటికీ నేటికీ వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ విజయవాడ నగర కమిషనర్ మంగళవారం యూనియన్ నేతలను చర్చలకు పిలిచి సమ్మెను విరమించాలని కోరగా, ఇంజినీరింగ్ కార్మికుల వేతనాల పెంపు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించేంత వరకు సమ్మెను విరమించేది లేదని విఎంసి చీఫ్ ఇంజినీర్‌కు చెప్పడం జరిగిందన్నారు. నేటి వరకు విజయవాడ వరకే పరిమితం అయిన నిరవధిక సమ్మె ఈ నెల 4వ తేదీ తరువాత రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని చెప్పారు. వేతనాల పెంపు, సంక్షేమ పథకాల అమలు, గత 17 రోజుల సమ్మె కాలపు జీవో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబాస్, నగర కోశాధికారి డి.స్టీఫెన్‌బాబు, వాటర్ సెక్షన్ బాధ్యులు దుర్గారావు, నారాయణ, నల్ల శ్రీను, సైదులు, కిరణ్, శివ వెహికల్ డిపో మెకానికులు దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు, కిషోర్, పార్క్ సెక్షన్ బాధ్యులు టి.చిన్న, వెంకట్రావు, కృష్ణవేణి, నగర ఉపాధ్యక్షురాలు టి.తిరుపతమ్మ, ఎం.బుజ్జమ్మ సి.దాసు, వి.సాంబులు, నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో...

విజయవాడలో...

ఇబ్రహీంపట్నం: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ జరుగుతున్న ఆందోళనలో భాగంగా కొండపల్లి మున్సిపల్ మచ్చుర్ పాయింట్ వద్ద బుధవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఆందోళన సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని, మున్సిపల్ కార్మికుల పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తింప చేయాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, రిటైర్మెంట్ వయసు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఉపాధ్యక్షులు దేవుళ్ళ, ఎలక్ట్రికల్ శ్రీను, లక్ష్మణరావు, సహాయ కార్యదర్శి మణికంఠ, ఏసు నాయకులు సూర్యలక్ష్మి, అప్పల రత్నం, శ్రీను సురేష్, నోజు , రెంటపల్లి శీను పాల్గొన్నారు.

తహశీల్దార్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం గ్రామములోని శ్రీ వీరాంజనేయ ఆడహక్ పెట్రోల్ బంక్, రేషను షాపు 12, 13లను తహసిల్దార్ జే.సుశీలాదేవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రములో డిప్యూటీ తహసిల్దార్ శివ నాగరాజు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, వీఆర్వో జానీ సాహెబ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-తిరువూరు: మండలంలోని చిట్టేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు బుధవారం విద్యా కిట్లు అందజేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్‌లో భాగంగా ప్రభుత్వం సరఫరా చేసిన ఏకరూప దుస్తులు ఎంతో నాణ్యత కలిగి ఉండటం హర్షణీయమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు పథకాలు వర్తింపజేయాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: మున్సిపల్ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సంక్షేమ పథకాల్లో కోత కోసి ప్రభుత్వ ఉద్యోగులుగా ఆన్లైన్లో చూపించి

అన్యాయం చేసిందని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పశ్చిమ నగర గౌరవాధ్యక్షులు బి.సత్యబాబు ధ్వజమెత్తారు. బుధవారం చిట్టినగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ ఆన్లైన్ ఆధారంగా ఉద్యోగాలను పర్మినెంట్ చేసి ప్రభుత్వ పథకాలు నిలుపుదల చేసినా అభ్యంతరం లేదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పేరుతో ఆప్కాస్ కార్మికులను మరలా బానిస వ్యవస్థకు తీసుకెళ్లే విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం కార్మికులకు రైన్ కోట్లు వెంటనే పంపిణీ చేయాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కార్మికులకు 200 యూనిట్లు ఉచిత కరెంటు అమలు చేయడం లేదని తల్లికి వందనం, ఫీజు రియంబర్స్మెంట్, పెన్షన్లు రేషన్ కార్డులు వంటివి కూడా మంజూరు చేయడం లేదని తెలిపారు. పెంచిన కరెంటు చార్జీలు రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లు నిలుపుదల చేయాలని ఈ నెల 4న జరుగుతున్న పోరాటంలో కార్మిక కుటుంబాలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మి వీరమ్మ, విజయ కుమారి, తేజ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-తిరువూరు

రెండ్రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరువూరు నగర పంచాయతీ కమిషనర్ మనోజ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఇళ్ల చుట్టూ మురుగు నీరు నిల్వలేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇంటిలో వాడిన తర్వాతా వ్యర్థాలను కాళీ ప్రదే శాలలో వేయకుండా ప్రతి రోజు ఇంటి ముందుకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అందజేయాలని తెలిపారు. అలా కాకుండా రోజుల తరబడి ఇంటి వద్దే ఉంచితే దుర్వాసన వస్తుందని, దోమల వద్ధి చెంది అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉందని కమీషనర్ చెప్పారు. పట్టణంలో వర్షపు నీరు నిలవ లేకుండా కచ్చా డ్రైనేజీలు తీస్తు న్నామని, వార్డుల్లో డ్రైనేజీ సమస్య ఉంటే తక్షణమే నగర పంచాయతీ కార్యాలయంలో తెలియజేయాలని అన్నారు.

ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్న కొండపల్లి బొమ్మ ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా, భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పనులను త్వరితగతిన పూర్తిచేసి వీలైనంత త్వరగా పర్యాటకులకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కొండపల్లిలో బుధవారం పర్యాటక, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పనులను పరిశీలించారు. కళాత్మక సౌందర్యం ఉట్టిపడేలా మ్యూరల్ పెయింటింగ్స్ పనులు పూర్తయ్యాయని, లోపల భాగంలో కొన్ని పనులు మిగిలి ఉన్నాయని అధికారులు వివరించారు. ఫెన్సింగ్ వంటి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యం మున్న జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మ విశిష్టతను పర్యాటకులకు చాటి చెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ను అభివద్ధి చేయడం జరుగుతుందన్నారు. కొండపల్లి బొమ్మ చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క ప్రాచుర్యాన్ని, బొమ్మలకు సంబంధించిన విశేషాలను పర్యాటకులకు కళ్లకు కట్టినట్లుగా తెలియజేసి ప్రత్యక్ష అనుభూతి పొందేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, కొండపల్లి మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన ఉన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.